# పనులపేరుతో నిధులు గోల్ మాల్?

**ఏటూరునాగారంక్రైం డిడి 9 వార్త ఫిబ్రవరి 05** మేడారం మహజాతర అంటెనే కాంట్రాక్టర్లకు కాసులుకురిపించె పండుగ అనితెలుస్తుంది వివరాల్లోకి వెల్లితె లక్షలాదిమంది హజరయె మహజాతరకు జంపన్నవాగులొ మహిళలు స్నానాలు చేసిబట్టలు మార్చుకు నేందు తాత్కాలిమైన రేకులషడులను ఏర్యాటు చేయించారు ఈపనులు ఏశాఖద్వారచేప ట్టినారొ కాని పనులుచేస్తుంటె అధికారులు రేఖులషడులు పాతవా కొత్తగా అనేదిపరశీలించక పోవడం దుర దృష్టకరంగా మారింది మహజాతర ముగి సివారంరోజులు దాటిం ది అంతె పనుల రంగురుచి నాణ్యతలొ గుట్టురట్టయిం ది అవినీతిభాగోతం బయటపడింది పాతరేకుల షడు లకు రంగులవేసి వాటిని కొత్తవిగా ఏర్పాటు చేసిన ట్లు ఆరోపనలు వస్తున్నాయి మహజాతరలొ భక్తులురద్దీ బాగా ఉన్నందున ఈపనులు గోల్ మాల్



టక్కరి చేసినట్లు బయటపడుతున్నాయి,,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈపనులపై పటిష్ఠమైన పరశీలన జరిపించితె అవినీతిభాగోతం బయట కొస్తుంది అవి ఆరోపనలు వస్తున్నాయి,,ఈపనులు ఒకటెనె ఇంకా ఏమైన ఉన్నట్లా అనె సందేహలు వస్తున్నాయి



## మారాయి గూడెం జాతరలో అమ్మవార్లను దర్శించుకున్న బీఆర్ఎస్ నేతలు

- **మొక్కులు చెల్లించుకున్న మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, బి ఆర్ ఎస్ నాయకులు మానే రామకృష్ణ , రావులపల్లి రాంప్రసాద్**

దుమ్ముగూడెం ఫిబ్రవరి 5 ( డిడి9 వార్త ) మారాయి గూడెం గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీ సమ్మక్క-సారక్క జాతర మహోత్సవంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, డివిజన్ నాయకులు రావులపల్లి రామ్ ప్రసాద్, భద్రాచలం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మానేరామకృష్ణతో పాటు దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ బృందం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమ్మక్క-సారక్కల ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని నేతలు ఆకాంక్షించారు. గిరిజనుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారక్క జాతర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ జాతర గిరిజనుల ఆత్మగౌరవానికి నిదర్శనమని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహోత్సవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ..

- **కష్టకాలంలో అయినవారే ముఖం చాటేస్తున్న వేళ మేమున్నామంటూ..సహృదయంతో ముందుకొచ్చిన దాతలు.**



**మణుగూరు. ఫిబ్రవరి 5 (డి డి 9వార్త)** భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లోని సమితిసింగారం గ్రామ పంచాయతీ పరిధి, 1వ వార్డు వాగు మల్లారం గ్రామానికి చెందిన ఎలిశెట్టి. భాస్కర్ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో పరమపదించారు. వారి కుటుంబానికి భాస్కర్ దశదిన కార్యక్రమం నిమిత్తం చందా.హరికృష్ణ గారి సహకారంతో 50 KG ల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. అలాగే మరో కార్యక్రమంలో అశ్వాపురం మండలం,కళ్యాణపురం గ్రామపంచాయతీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షేక్.రబియా బేగం కుటుంబాన్ని మిట్టగూడెం సర్పంచ్ జిమ్మ.ఝాన్సీ జంపయ్య పరామర్శించి, దశదిన కర్మలకు 50Kg ల బియ్యం అందజేసి, ఎటువంటి ఆపద వచ్చినా తోడు ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ రెండు సంఘటనలను చూసిన ప్రజలు సమాజంలో మానవత్వం ఇంకా బ్రతికే ఉందని వారి సేవా గుణాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మరియు కళ్యాణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ జిమ్మ. ఝాన్సీ జంపయ్య, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 10న జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు

- **సీఎం కప్ వేడుకల్లో భాగంగా భద్రాచలంలో నిర్వహణ**
- **విజయవంతం చేయాలని జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.వి. రామిరెడ్డి పిలుపు**

భద్రాచలం, ఫిబ్రవరి 05 (డిడి9 వార్త) గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ లో భాగంగా ఈ నెల 10వ తేదీన భద్రాచలంలోని సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.వి. రామిరెడ్డి తెలిపారు. ఈ పోటీలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు తప్పనిసరిగా ఈ జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనాలని సూచించారు. ఈ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అధిక సంఖ్యలో పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా జనరల్ సెక్రెటరీ జి.వి. రామిరెడ్డి 99665 88688, 96421 20130 నంబర్లను సంప్రదించాలని కోరారు.



# ఎటువంటి ఆధారాలు లేకుండా 'ప్రభుత్వ భూమి కబ్జా చేసి కట్టుకున్నాడు అని సర్పంచ్ దుష్ప్రచారం

**జనగామ ఫిబ్రవరి 5 (డిడి 9 వార్త)** నా పేరు భుక్యా మాన్సింగ్. నేను నివసిస్తున్న ఇంటికి సంబంధించి మరియు నాకు ఉన్నటువంటి ఇంటి నంబర్, హౌస్ ట్యాక్స్ రసీదులు, వంటి అన్ని చట్టబద్ధ ఆధారాలు ఉన్నప్పటికీ, మా గ్రామ సర్పంచ్ గారు ఎటువంటి ఆధారాలు లేకుండా "ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఇల్లు కట్టుకున్నాడు" అంటూ ప్రజల్లో తప్పుడు ఆరోపణలు, దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ ఆరోపణలు పూర్తిగా అసత్యం, ఆధారరహితం మరియు దురుద్దేశపూరితమైనవి. ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి ఈ విధంగా మాట్లాడటం వల్ల నా పరువు, గౌరవం, సామాజిక ప్రతిష్ఠకు తీవ్ర నష్టం జరుగుతోంది. నా కుటుంబాన్ని కూడా అనవసరంగా మానసిక వేదనకు గురి చేస్తున్నారు. నా ఇంటికి సంబంధించిన అన్ని అధికారిక పత్రాలు ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. అవసరమైతే నేను వాటిని సంబంధిత అధికారులకు మరియు మీడియాకు చూపించడానికి సిద్ధంగా ఉన్నాను. నిజం బయటకు రావాలనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తున్నాను. ఎలాంటి ఆధారాలు లేకుండా వ్యక్తులపై తప్పుడు ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధం. ఈ విషయంలో నేను ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశాను. న్యాయం కోసం చట్టబద్ధ మార్గంలో ముందుకు వెళ్తాను.

